


వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి - గండేపల్లి, పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి ఎం.శ్యామల అన్నారు. మంగళవారం గండేపల్లి పంచాయతీలో 'ప్రజల చెంతకే ప్రభుత్వం' అనే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పెద్దాపురంలోని 18, 19, 20, 21 వార్డుల పరిధిలోని ప్రజలకు మనమిత్ర సేవలపై సచివాలయ ఉద్యోగులతో కలిసి కూటమి నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమనార లక్ష్మీదివాకర్, ఒబిలిశెట్టి గణేష్, నాలం రమణ, పెదిరెడ్డి రామకృష్ణ, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గెడ్డం పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చారు...మరిచారు..!

- -అమలుకు నోచుకోని చంద్రన్న బీమా
- -హామీతో చేతులు దులుపుకొన్న టిడిపి
- -బాధిత కుటుంబాలకు తప్పని నిరీక్షణ



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికలలో గెలవడం కోసం కూటమి పార్టీలు అనేక హామీలను ఇచ్చాయి. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పుకొచ్చింది. సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. దానిలోని భాగంగానే మేనిఫెస్టోని విడుదల చేసింది. అందులో చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేశారు. ఆ హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయినా నేటికీ చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని వహిస్తుంది. 2023-24 సంవత్సరానికి గాను జిల్లాలో వందలాది క్లైములు పెండింగ్లో ఉన్నాయి. ఆ తర్వాత కాలంలో ప్రమాదానికి గురై అలాగే సహజ మరణం పొందిన వారికి బీమా ఆర్థిక సహాయం అందక పేద, సామాన్య వర్గాలకు చెందిన లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తక్షణం చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్లు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

30 రోజుల్లోగా పరిహారం...

చంద్రన్న బీమా పథకంలో 18-50 ఏళ్లలోపు వారు సహజ మరణం పొందితే రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు పరిహారం అందజేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. 51-70 ఏళ్ల లోపు వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.3 లక్షలు, ప్రమాదంలో పాక్షిక వైకల్యం పొందిన వారికి రూ.2.50 లక్షలు ఇస్తారు. వ్యక్తి మృతి చెందిన తరువాత బాధిత కుటుంబానికి 30 రోజుల్లోగా ఈ పరిహారం అందాల్సి ఉంది. సహజ మరణం పొందిన వ్యక్తి వివరాలను 7 రోజులు, ప్రమాదాలకు గురైతే 15 రోజుల్లోపు సచివాలయాల్లో నమోదు చేయించాలి. బీమా సభ్యుడిగా ఉన్న వ్యక్తి చనిపోతే వెంటనే రూ.10 వేలు మట్టి ఖర్చుల కింద అందించి, మిగిలిన మొత్తాన్ని నామినీ బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

బీమాను అమలు చేయాలి



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రన్న బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. వాస్తవానికి 30 రోజుల్లోపే బీమా పరిహారం సొమ్ములు బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది. ఇంటి పెద్దను, ఆసరా అందించే వారిని కోల్పోయి కుటుంబాల పోషణ కష్టంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సొమ్ము వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో క్లైయిములను త్వరితగతిన పరిష్కరించి పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.

-కరణం ప్రసాదరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి

మంత్రి హామీ ఏమైనట్లు..?

గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ బీమా పేరుతో ఈ పథకాన్ని అమలు చేశారు. అయితే పూర్తిస్థాయిలో బాధిత కుటుంబాలకు న్యాయం జరగలేదనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఎన్నికల ప్రచార సభల్లో గెలుపు లబ్ది కోసం చంద్రబాబు సహా, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సైతం బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.5 లక్షల ఉన్న పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచుతామని గొప్పలు చెప్పారు. కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పైనే కావస్తోంది. కానీ ఈ పథకం అమలు మరిచారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ పథకాన్ని ప్రభుత్వం మళ్లీ అమలు చేయబోతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గతేడాది జూన్‌లోనే అమరావతిలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో చెప్పారు. కానీ నేటికీ ఈ పథకంపై స్పష్టత లేకపోవడంతో బాధిత లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు.

14 నెలలుగా ఎదురు చూపులు

చంద్రన్న బీమా పథకం కోసం లబ్ధిదారులు ఎదురుచూపులు చూస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారు, అంత్యోదయ, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఈ ఉచిత బీమా పథకానికి అర్హులు. 2023-24 వరకూ సాధారణ మరణాలు 966, ప్రమాద వశాత్తు మరణాలు 86 నమోదయ్యాయి. మొత్తంగా 1052 క్లైములకు రూ.13.96 కోట్లు పరిహారం అందజేశారు. అయితే నమోదైన వాటిలో 517 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో సాధారణ మరణాలు 394 (రూ.3.94 కోట్లు), ప్రమాదవశాత్తు మరణాలు 123 (రూ.10.09 కోట్లు) పెండింగ్ ఉన్నాయి. అలాగే జిల్లాలో 14 నెలల కాలంలో ఇంకా వందలాది క్లైములు పెండింగ్లో ఉన్నాయి. అయితే అవన్నీ ప్రస్తుతం లెక్కల్లో లేవు. వీటిని ప్రభుత్వం నమోదు చేసుకోవడం లేదు. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదని, విధి విధానాలు రూపొందిస్తున్నామని అధికారులు చెప్పడం విశేషం.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఆగస్టు 15వ తేదీన జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ నిర్వాహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లను అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. పోలీసు, ఎన్‌సిసి విభాగాల గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్‌పి బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా , డిఆర్‌ఒ జె.వెంకట్రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతోనే సంక్షేమ పాలన


ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కాజులూరు

ప్రజల ఆశీర్వాదంతోనే కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తుందని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం మండలంలోని అండ్రంగి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలన దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో సాగిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసిపి నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, టిడిపి మండల అధ్యక్ష, ఉపాధ్యాక్షులు చవ్వాకులు నారాయణమూర్తి, మేడిశెట్టి పెద్ద, డిసి పేపకాయల నారాయణరావు, చుండ్రు వీర్రాజుచౌదరి, డేగల వెంకట సతీష్, వనుము వీరబ్రహ్మం, పోతయ్య నాయుడు, లక్ష్మీనారాయణ, బొండా శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ వర్కర్స్‌కు వేజ్ నిర్ణయం: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఎన్ఎంఆర్ (నామినల్ మస్టర్ రోల్) లేబరుగా పనిచేస్తున్న వారికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి వేజ్ నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్ఎంఆర్ వర్కర్స్‌కు 2025-26వ ఆర్థిక సంవత్సరానికి వెజ్ కమిటీ సూచనలు, ప్రైస్ ఇండెక్స్, పర్చేసింగ్ పవర్‌ను అనుసరించి ఎన్ఎంఆర్ వర్కర్స్‌కు వేజ్ నిర్ణయించడం జరిగిందన్నారు. స్కిల్డ్ కేటగిరి వర్కర్లకు రోజుకు రూ.746, సెమీస్ స్కిల్డ్ కేటగిరీకి రోజుకి రూ.545, అన్ స్కిల్డ్ కేటగిరికి రోజుకి రూ.444 చొప్పున రేటు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ వేజ్ 2025-26వ ఆర్థిక సంవత్సరానికి వర్తిస్తాయని ఆయన తెలిపారు. ఎన్ఎంఆర్ వర్కర్స్‌కు ఎవరైనా అంత కంటే తక్కువ వేతనాలు చెల్లించి పని చేయించుకున్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

అవంతి ఫ్యాక్టరీలో తనిఖీలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని పెద్దనాపల్లిలో ఉన్న అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ఫ్యాక్టరీని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ కమిటీ సభ్యులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పెద్దనాపల్లికి చెందిన మెట్ల చిన్ని ఫ్యాక్టరీ నుంచి విడుదల చేసే వ్యర్థ జలాల నుంచి ప్రజలను కాపాడాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో గల పంట కాలువలు, చెరువు వద్ద నుంచి నీటి నమూనాలను సేకరించారు. అధికారులు సేకరించిన నీటిని ల్యాబ్‌కు పంపి రిపోర్టులు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు మెట్ల చిన్ని విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుంచి పంట కాలువలలోకి విడుదల చేసే వ్యర్థ జలాలు వలన పంటలు నష్టపోవడంతో పాటు పరిసర ప్రాంతాలు దుర్గంధభరితంగా మారుతున్నాయన్నారు. వ్యర్థ జలాల వలన రైతులు, పెద్దనాపల్లి ప్రజలు చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అధికారులకు వివరించినట్లు తెలిపారు.

జనవాణిలో అర్జీలు స్వీకరించిన పంతం


అర్జీలను స్వీకరిస్తున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

ప్రజాశక్తి - కరప

జనసేన కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఎంఎల్ఎ పంతం నానాజీ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్, వాటర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికులు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఆక్వా ఊటకాలువను పూడ్చుతున్న రైతులు

ఊట కాలువను పూడ్చేసిన రైతులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరం పెదపేట సమీపంలో కాశివాని తూము పంట కాలువపై ఉప్పునీటి రొయ్యల చెరువు నుంచి విడుదల చేసే ఊట కాలువను రైతులు మంగళవారం పూడ్చేశారు. రొయ్యల చెరువు నుంచి వస్తున్న ఉప్పునీటిని డబ్బాలలో పట్టి చెరువుల వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు ధూళిపూడి నాగేశ్వరరావు, వెంటపల్లి రామకృష్ణ, మల్లాడి నాగార్జున, దున్న తాతారావు, సబ్బితి చిన్నారి మాట్లాడుతూ కొన్నేళ్లుగా చేపల సాగు చేస్తున్న వనుముశెట్టి అప్పన్న రెండేళ్లుగా బోరు వేసి ఆరు ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నాడని తెలిపారు. చెరువు నుంచి వచ్చే వ్యర్థ జలాలు, ఊటనీరు అక్రమంగా తవ్విన ఊట కాలువ ద్వారా పంట కాలవలోకి వదలేస్తున్నాడని ఆరోపించారు. దీనివల్ల వరి నాట్లు మూన కట్టే దశలోనే చచ్చిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప్పునీటి వల్ల పెదపేట గ్రామంలోని రెండు తాగునీటి బావులు సైతం ఉప్పునీరుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పునీటి రొయ్యల చెరువు సాగు చేస్తున్న యజమానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పంట పొలాలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ముద్రే బాబులు, మల్లాడి వెంకన్న, పెయ్యల జనార్దన్, మళ్లీడి వీరబాబు, ధూళిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై పెల్లుబికిన వ్యతిరేకత

అదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు జరిగాయి. తక్షణమే స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ ప్రజావేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎపిఇపిడిసిఎల్ ఇఇ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా జరిగింది. ఈ ధర్నాలో వివిధ ప్రజాసంఘాల నాయకులు జె.వెంకటేశ్వర్లు, సిహెచ్. రాజ్‌కుమార్, తోకల ప్రసాద్, బొచ్చా ఏసు మాట్లాడారు. దేశభక్తి గురించి ప్రగల్భాలు పలికే బిజెపి నాయకులు అదానీ లాభాల కోసమే విద్యుత్ సంస్కరణల చట్టం చేశారని విమర్శించారు. అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి చేస్తూ షరతులు విధించారన్నారు. జగన్ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలు కూటమి ప్రభుత్వం రద్దు చేయకుండా బిజెపికి వంతపాడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుబ్బల ఆదినారాయణ, బంగారు సత్యనారాయణ, అనిల్ కుమార్, అబ్బులు, భవాని, దుర్గాదేవి, ప్రసాద్, కె. సత్తిరాజు, దువ్వా శేషబాబ్జీ, మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్. విజయ్‌కుమార్, నాగాబత్తుల సూర్యనారాయణ, పలివెవ వీరబాబు, చిన్నబిల్లి నాగేశ్వరరావు, భూలక్ష్మి, లోవ పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలం శ్రీనివాస్, బాలు సత్తిబాబు, కరణం గోవిందరాజు, విప్పర్తి కొండలరావు, సిపిఐ నాయకులు మడగల రమణ, పెద్దిరెడ్డి అర్జున్ పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక పాండవుల మెట్ట వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ ఎఇ పి.సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కన్వీనర్ సిరపరపు శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బళ్లమూడి సూర్యనారాయణమూర్తి, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, నీలం శ్రీను, గూనూరి వెంకటరమణ, కూనిరెడ్డి అప్పన్న, ఎన్ సూరిబాబు, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి, రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి క్రాంతికుమార్, చల్లా విశ్వనాథం పాల్గొన్నారు. **కాజులూరు** ప్రజా వేదిక ఆధ్వర్యంలో గొల్లపాలెం సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదాని కంపెనీకి లాభం చేకూర్చేందుకు ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందం కుదుర్చుకుందని విమర్శంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కడలి రాంపండు, పోతురాజు బాబురావు, పితాని సుబ్రహ్మణ్యం, దంగేటి వెంకన్న, గురజాపు సత్యనారాయణ, షాజహాన్, కురుపూడి భూచక్రం, పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రమణయ్యపేట డి సెక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్‌కుమార్, వలసపాకల ఏరియా శాఖ కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, ఆత్మకూరు కృష్ణాజీ, నాగేంద్ర, చంద్రశేఖర్, అప్పలరాజు, పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఉపకేంద్రం వద్ద ధర్నా జరిగింది. ధర్నా ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, సిహెచ్.సాంబ శివకుమార్, సిహెచ్.పద్మాకర్‌రావు, సిహెచ్.నారాయణరెడ్డి, లిబరేషన్ నాయకులు ఎస్.అప్పలరాజు, వినోద్, రమేష్ పాల్గొన్నారు. **జగ్గంపేట** స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిరక్వహించారు. పంచాయితీ రాజ్ అతిథి గృహం నుంచి విద్యుత్ శాఖ ఇఇ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కర్నాకుల వీరాంజనేయులు, ఎం.ఏసు, వి.చిట్టిబాబు, వల్లూరి రాజబాబు, బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు వల్లు రాజబాబు, చల్లా సంతోష్‌కుమార్, దుప్పి అదృష్టదీపుడు, డి.వెంకటేశ్వర్లు, ఎస్.సుమన్, ఎన్.త్రిమూర్తులు, ఎ.శ్రీను, వర్మ, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.


సామర్లకోటలో ధర్నా చేస్తున్న ప్రజావేదిక నాయకులు, కార్యకర్తలు


కాకినాడలో ధర్నా చేస్తున్న ప్రజావేదిక నాయకులు, కార్యకర్తలు


తాళ్లరేవులో ధర్నా చేస్తున్న ప్రజావేదిక నాయకులు, కార్యకర్తలు


పెద్దాపురంలో ధర్నా చేస్తున్న ప్రజావేదిక నాయకులు



కాజులూరులో ధర్నా చేస్తున్న ప్రజావేదిక నాయకులు




కాకినాడ రూరల్‌లో ధర్నా చేస్తున్న సిపిఎం శ్రేణులు


యు.కొత్తపల్లిలో ధర్నా చేస్తున్న ప్రజావేదిక శ్రేణులు



జగ్గంపేటలో ధర్నా చేస్తున్న ప్రజావేదిక శ్రేణులు


కార్టూ'నిజం'



రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - రౌతులపూడి, జగ్గంటపే

రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. మంగళవారం రౌతులపూడి పిఎసిఎస్ కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. సొసైటీ అధ్యక్షులుగా పైల పైడిరాజు, సభ్యులుగా టి.అప్పారావు, జయసింగ్ రావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు లాభసాటిని కల్పించేందుకు రాయితీలతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ రౌతులపూడి సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలుత ప్రభుత్వం రాయితీతో రైతులకు మంజూరైన డ్రోన్ యంత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజ్యలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.అలాగే జగ్గంపేట మండలం రాజపూడి పిఎసిఎస్ ఛైర్మన్‌గా ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా చింతల కన్నారావు, గండికోట శ్రీను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాజపూడి సొసైటీ రూ.14 కోట్ల టర్నోవర్‌తో ఆగిపోయిందని, దానిని రూ.50 కోట్లకు పెంపుదల చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, సొసైటీ కార్యదర్శి పిల్లా అప్పారావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి, సొసైటీ ఛైర్మన్లు బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


రౌతులపూడిలో పమాణస్వీకారం చేస్తున్న త్రీమేన్ కమిటీ



జగ్గంపేటలో పమాణస్వీకారం చేస్తున్న త్రీమేన్ కమిటీ

మెడికవర్‌లో వాస్కులర్ సేవలు

ప్రజాశక్తి - కాకినాడ

మెడికవర్ హాస్పటల్స్‌లో వాస్కులర్ వ్యాధులకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్ఎస్.అమరేంద్రబాబు, కాకినాడ సెంటర్ హెడ్ శుభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 6న .జాతీయ వాస్కులర్ డేగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాస్కులర్ వ్యాధులు, ముఖ్యంగా అనేక రోగులు పాదాల్లో గాయాలు, డయాబెటిక్ ఫుట్ అల్సర్స్, గ్యాంగ్రీన్ వంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వీటిని సమయానికి గుర్తించి తగిన వాస్కులర్ చికిత్సలు చేస్తే అవయవాలు తొలగించే ప్రమాదం ఉండదని తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలలో హైబిపి ధూమపానం, ఎక్కువ సమయం నిలబడి ఉండటం, కిడ్నీ, మధుమేహం ఉన్నవారిలో వాస్కులర్ సంబంధిత సమస్యలు ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. వాస్కులర్ సమస్యలను సమయానికి గుర్తించి సరైన చికిత్స పొందడం వల్ల తీవ్రత తగ్గించుకోవచ్చన్నారు. మెడికవర్ హాస్పిటల్‌లో ఆధునిక పద్ధతులతో, అతి తక్కువ ఖర్చుతో వాస్కులర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్‌లో ఆధునిక పద్ధతులతో అతి తక్కువ ఖర్చుతో వాస్కులర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటివరకు అనేక విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించి, అత్యధిక సక్సెస్ రేట్‌తో తమ నిపుణులు సేవలందిస్తున్నారని తెలిపారు.

బాధితునికి ముదునూరి ఆర్థిక సాయం


ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ముదునూరి

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి గ్రామానికి చెందిన దువ్వి కన్నారావు కుమారుడు సూరిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనిని వైసిపి నాయకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు మంగళవారం పరామర్శించారు. తన ట్రస్టు ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రాంబాబు, సత్యప్రసాద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ మొక్కలకు పోషణ అవసరం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మల్బరీ మొక్కలకు లభించే పోషకాల ప్రభావంతో పట్టుపురుగుల పెరుగుదల ఉంటుందని స్థానిక పట్టు పరిశ్రమ సెంటర్ శాస్త్రవేత్త ఇ.భువనేశ్వరి అన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'నా పట్టు నా అభిమానం' కార్యక్రమంలో భాగంగా పట్టు రైతులకు 'మల్బరీ మొక్కలపై పోషణ పిచికారి' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్బరీ మొక్కలకు పోషణ విలువలు చాలా అవసరమన్నారు. ఒక లీటర్ పోషణను కటింగ్ చేసిన 20 నుంచి 30 రోజుల మల్బరీ మొక్కలకు 140 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా భూమిలో లభించని పోషకాలను పోషణ ద్వారా మల్బరీ మొక్కలు గ్రహిస్తాయని తెలిపారు. పట్టుపురుగుల పెంపకం లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

వ్యాన్‌లో తరలిస్తున్న 3,631 కేజీల పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా సివిల్ సప్లయి అధికారి సత్యనారాయణరాజు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో సోమవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో డిఎస్ఒ సత్యనారాయణ రాజుతోపాటు, ప్రత్తిపాడు సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ నాగబాబు, సిబ్బంది జగ్గంపేట రోడ్డులో మాటు వేశారు. ఆ సమయంలో ఒక వ్యాన్‌లో జగ్గంపేట నుంచి గోకవరం వైపు వెళ్తున్న వ్యాన్‌ను నిలుపుదల చేసి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 3,631 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రామవరం వద్ద గల గొడౌన్‌కు తరలించారు. అనధికారికంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు.

సారా విక్రేతపై పీడీ యాక్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

సారా విక్రయంలో పలుమార్లు పట్టుబడి అధికారుల హెచ్చరికలను భేఖాతరు చేస్తున్న మహిళపై పీడీ యాక్ట్ మేరకు నమోదు చేసినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.రామ్మోహన్‌రావు తెలిపారు. మండలంలోని పండ్రవాడ గ్రామానికి చెందిన గెద్దాడ రాఘవ సారాను అమ్మడం ఒక వృత్తిగా చేస్తుకుందని తెలిపారు. 2023 నుంచి ఇప్పటివరకు 6 సారా కేసుల్లో పట్టుబడినట్టు తెలిపారు. ఆమె తరచుగా ఇదే వ్యాపారం చేస్తుందన్నారు. పలుమార్లు పట్టుబడినా సారా అమ్మకాలు మానడం లేదన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్ ఆమెపై పీడీ యాక్ట్ నమోదుకు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. దీంతో ఆమెను మంగళవారం రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారంలో అప్పగించినట్టు తెలిపారు.

తప్పిపోయిన యువతిని 3 గంటల్లో కనిపెట్టిన పోలీసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

తప్పిపోయిన యువతిని 3 గంటల వ్యవధిలోనే స్థానిక పోలీసులు ఆమె ఆచూకీ కనుగొన్నారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాల ప్రకారం.. కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన ఒక యువతి జగ్గంపేటలో బంధువుల ఇంటి వద్ద ఉంటూ తప్పిపోయింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మూడు గంటల వ్యవధిలో కనుగొన్నారు. ఆమెను పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ బంధువులకు అప్పగించారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెసి రాహుల్‌మీనాతో కలిసి కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో గృహ నిర్మాణాలు, అన్న క్యాంటీన్లు, పి-4, పోస్టర్ అడాప్షన్, నవోదయం వంటి అంశాలపై సమీక్షించారు. క్షేత్రస్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ శాఖ పనితీరును మెరుగుపరచుకుంటూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనులకు అవసరమైనంత ఇసుక, సిమెంటు, ఇతర మెటీరియల్ జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందన్నారు. గృహ నిర్మాణాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వారం వారం లక్ష్యం నిర్దేశించుకుని తప్పని సరిగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల పనితీరుపై రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పోస్టర్ అడాప్షన్ (తాత్కాలిక దత్తతు) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం కింద రెండు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను దత్తత ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 20 వరకు వారం రోజుల పాటు డీ వార్మింగ్ కింద పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ఆర్థిక అసమానతలను తొలగించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలు అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ వెంకటరావు, జడ్‌పి సిఇఒ లక్ష్మణరావు, సిపిఒ పి.త్రినాథ్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నలుగురి ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 9 తేదీ నుంచి 11వ తేదీ వరకు బాపట్లలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు స్థానిక జడ్‌పి బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాయుడు విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీల్లో అండర్ 14 జావెలిన్‌త్రో విభాగంలో సిహెచ్.ఇందిరా ప్రియదర్శిని, అండర్ 16 విభాగంలో 60 మీటర్ల రన్నింగ్‌లో కె.జోష్ణప్రియాంక, అండర్ 18 విభాగంలో షార్ట్ పుట్, డిస్కస్ త్రో విభాగంలో సిహెచ్.శృతి, లాంగ్ జంప్ విభాగంలో బి.స్వాతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం విజయలక్ష్మి, పీడీలు హవీలా, వరలక్ష్మి, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ పచ్చాకుల లోవరాజు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు అభినందించారు.

మిషన్ వాత్సల్య పథకం ప్రారంభం

ప్రజాశక్తి - శంఖవరం

శంఖవరం గ్రామంలో మిషన్ వాత్సల్య పథకాన్ని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ మంగళవారం ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల పాటు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. బిడ్డ మానసికంగా, శారీరకంగా ఎదుగుదలపై ప్రతి తల్లి అవగాహన పెంచుకోవాలని కోరారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పర్వత వెంకటలక్ష్మి, పిహెచ్‌సి వైద్యాధికారి ఎస్.శ్రీరామ్‌కుమార్, టిడిపి నాయకులు పర్వత సురేష్, వెన్న శివబద్దిరామారావు, జనసేన నాయకులు బాబి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభకార్యాలకు గుర్తుగా మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతి ఒక్కరు శుభ కార్యక్రమాలకు గుర్తుగా మొక్కలు నాటాలని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లింగంపర్తి గ్రామంలోని పాఠశాలలో డాక్టర్ అనసూరి ప్రవీణ్‌సాయిఅభిషేక్ పుట్టినరోజు సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలను భూ, జల, వాయు కాలుష్యాల నుండి రక్షించాలంటే మొక్కలు నాటడమే శరణ్యం అన్నారు. సంఘ ఉపాధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహదేవుడు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థికి సైకిల్ అందజేత

ప్రజాశక్తి - కరప

స్థానిక హైస్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి పేపకాయల దుర్గాభవానికి చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవికుమార్ సైకిల్‌ను అందజేశారు. మాజీ సర్పంచ్ తాతీలు విద్యార్థి ఇబ్బందులను చేయూత సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, ఎంఎల్‌సి పేరబత్తుల రాజశేఖర్ చేతుల మీదుగా సైకిల్‌ను విద్యార్థికి అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

యానాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో మహిళల కోసం ఏర్పాటుచేసిన ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ అసిస్టెంట్ ట్రేడ్ కోర్సుల్లో ప్రవేశానికి పదో తరగతి చదివిన యానాం ప్రాంత మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతపల్లి కష్ణసుధాకర్ తెలిపారు. ఆగస్టు నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు తమ ఆఫీస్‌ను సంప్రదించాలన్నారు.

8న యూత్ మీటింగ్

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 8వ తేదీన తోటరాజు ఫాలోవర్స్ ఆధ్వర్యంలో యూత్ మీటింగ్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గాజుల గార్డెన్లో జరిగే ఈ సమావేశానికి పెద్దఎత్తున యువత తరలిరావాలని కోరారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ మౌనిక

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ వి.మౌనిక అన్నారు. మంగళవారం మండలంలోని చదలాడ గ్రామంలోని జడ్‌పి హైస్కూల్లో హెచ్ఎం ఎం.వెంకటరావు అధ్యక్షతన చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా బాలికలకు ఫోక్సో చట్టం ఎంతో రక్షణగా ఉందన్నారు. ఈ చట్టంపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే వాహన చట్టాలు, రోడ్డు భద్రత చట్టాలు, ర్యాష్ డ్రైవింగ్ వల్ల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్ననాటి నుంచి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లికి చెందిన ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా గ్రామ యూత్, రాజేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా సుగుణరావు, శ్రీ యువసేన సతీష్, నల్లల శివ, కాట్రావులపల్లి ప్రసాద్, సుంకర శ్రీను, అడబాల వీర బాబు, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం 775 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో ఇళ్ల స్థలాల కోసం 775 మంది దరఖాస్తు చేసుకున్నారని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఒలతో నిర్వహించి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాను తయారు చేస్తున్నామన్నారు. వాటర్ టాక్స్ వసూలు ఇప్పటి వరకు 23 శాతం పూర్తయిందన్నారు. ఈ వారంలో 40 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కౌలు రైతుల గుర్తింపు కార్డుల ప్రక్రియ 90 శాతం పూర్తయిందన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన తలారి ప్రియాంకకి మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక స్తోమత లేక సాయం కోసం అర్థించగా ఎంఎల్ఎ చినరాజప్ప సిఫార్సుతో సిఎం సహాయనిధి నుంచి రూ.42,250 మంజూరైంది. సంబంధిత చెక్కును మంగళవారం అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేదలకు సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్‌పురం గ్రామ టిడిపి అధ్యక్షులు చల్లా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షునిగా మోహన్‌రావు

ప్రజాశక్తి - గండేపల్లి

మండల టిడిపి అధ్యక్షుడిగా పోతుల మోహన్‌రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మండలంలో మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు టిడిపి నాయకులు, ఎస్ఐ శివనాగు సాలువ కప్పి అభినందనలు తెలిపారు.

సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో స్థానిక లూథరన్ హైస్కూల్ విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై మంగళవారం అవగాహన కల్పించారు. బాలికలకు, బాలురకు విడివిడిగా ప్రయోగాలు చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్, హెచ్ఎం విక్టర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఏపూరి

అగ్ని ప్రమాద బాధితులకు బిసి ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు ఆర్థిక సాయాన్ని అందించారు. మంగళవారం బాధితులను కలుసుకుని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. అలాగే నెలకి సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. బాధితుల కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించే లాగా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సత్యనారాయణ, గోళ్ళ సత్యనారాయణ, మైరాల నాగేశ్వరరావు, గణేశుల చక్రబాబు, షేక్ సుభాన్, చనిబోయిన నాగేశ్వరావు, తంగేళ్ల ఆనంద్, పాల్గొన్నారు.

త్రీ మెన్ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు పిఎసిఎస్ త్రీ మేన్ కమిటీ ఛైర్మన్‌గా పెనుముచ్చి నాగేశ్వరరావు, సభ్యులుగా బైలపూడి శ్రీరామ్‌మూర్తి, ముప్పిడి జమీలు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పాల్గొని మాట్లాడారు. జగన్ పరిపాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శంచారు. డిసిసి ఛైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, గాడి రాజబాబు, అంకమ్మరెడ్డి రమేష్, పోతల సూరిబాబు పాల్గొన్నారు.